నేటి దినపత్రిక
# సూర్య
17 వ వసంతంలోకి
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

బుధవారం | 31 జులై 2024 | పేజీలు 8


ఆన్‌లైన్ ముఠాల పట్ల..

# అప్రమత్తంగా ఉండండి

## విద్యుత్ శాఖ ఎస్ఈ విజయన్



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** నగరంలోని విద్యుత్ భవన్‌లో సూపరింటెండింగ్ ఇంజనీర్ వి.విజయన్ మాట్లాడుతూ.. కరెంటు బిల్లు బకాయిలు ఉన్నారంటూ ఎస్ఎంఎస్ పంపించి డబ్బులు దోచుకునే ఆన్‌లైన్ ముఠాలు ఎక్కువయ్యాయని విద్యుత్ శాఖ పర్యవేక్షక ఇంజనీర్ వి.విజయన్ తెలిపారు. ఈ ఆన్‌లైన్ మోసాలు చేసేవారు ఎలా ఉన్నారంటే.. మొదట మనకు ఒక ఎస్ఎంఎస్ పంపుతారు, మీ కరెంటు బిల్లు బకాయి ఉన్నారు కనుక మీ కరెంటు కట్ చేస్తున్నాం.. అని

-మిగతా 2లో

# రేపు పింఛన్ల పంపిణీ : కలెక్టర్

- తొలిరోజే 99శాతం మంది లబ్ధిదారులకు పింఛన్ల పంపిణీకి ఏర్పాట్లు
- జిల్లాలో 3,11,535 మందికి రూ.131.68 కోట్లు పంపిణీ
- లబ్ధిదారుల ఇంటి వద్దకే పింఛన్లు



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందజేస్తున్న రూ.4 వేలు పింఛన్‌ను టంఛన్‌గా 1వ తేదీనే అందించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ ఒ.ఆనంద్ తెలిపారు. పింఛన్ల పంపిణీని కేవలం రెండు రోజుల్లోనే నూరు శాతం అందించేందుకు ప్రభుత్వం మార్గదర్శకాలను జారీ చేసిందని, ఈ మేరకు సంబంధిత అధికారులందరికి పింఛన్ల పంపిణీపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఆగస్టు 1వ తేదీన ఉదయం 6 గంటల నుంచి అధికారులు పింఛన్ల పంపిణీని ప్రారంభించనున్నామని, తొలిరోజే 99 శాతం పింఛన్లను లబ్ధిదారులకు అందించాలని ఆదేశాలిచ్చామని చెప్పారు. ఈనెల 31వ తేదీనే బ్యాంకుల నుంచి పింఛన్ డబ్బులను డ్రా చేసుకుని ఆయా సచివాలయాల వారీగా పంపిణీకి సిద్ధం చేసుకోవాలన్నారు. దూర ప్రాంతాల్లో ఉన్న పింఛన్ లబ్ధి దారులకు ఫోన్ ద్వారా సమాచారం అందించి 1వ తేదీన ఇంటి వద్ద అందుబాటులో ఉం డాలని తెలిపారు. ప్రభుత్వ అధికారులే నేరుగా లబ్ధిదారుల ఇంటికి వెళ్లి పింఛ న్లను అందిస్తారని, ఆగస్టు 1, 2వ తేదీల్లోగా ఎట్టిపరిస్థితిల్లో నూటికి నూరు శాతం పింఛన్లను అందిం చాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలిచ్చినట్లు కలెక్టర్ పేర్కొన్నారు.

### జిల్లాలో 3,11,535 మందికి రూ.131.68 కోట్లు పంపిణీ : పీడీ

జిల్లాలో ఆగస్టు 1వ తేదీన 3,11,535మంది పలురకాల పింఛన్ లబ్ధిదారులకు చెల్లించేందుకు రూ.131.68 కోట్లను ప్రభుత్వం కేటాయించినట్లు డిఆర్‌డిఎ ప్రాజెక్టు డైరెక్టర్ సాంబశి వారెడ్డి తెలిపారు. పింఛన్ల పంపిణీకి జిల్లావ్యాప్తంగా 6994 మంది సిబ్బందినిక్లస్టర్ల వారీగా మ్యాపింగ్

-మిగతా 2లో

భవన నిర్మాణాల పెండింగ్ దరఖాస్తులపై

# మంత్రి స్పెషల్ ఫోకస్



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలోని భవన నిర్మాణ పెండింగ్‌పై రాష్ట్ర మున్సిపల్ పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి నారాయణ ప్రత్యేక దృష్టి సాధించారు. గురువారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకూ నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్‌లో స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు ఆయన ప్రకటనలో తెలిపారు. స్పెషల్ డ్రైవ్‌లో స్వయంగా మంత్రి నారాయణ, రాష్ట్ర పట్టణ ప్రణాళికా విభాగం డైరెక్టర్ విద్యుల్లత అధికారులు పాల్గొననున్నారు. పెండింగ్ దరఖాస్తుదారులు స్పెషల్ డ్రైవ్‌కి హాజరై తమ దరఖాస్తులో ఉన్న సమస్యలను పరిష్కరించుకునే అవకాశం ఉందని తెలిపారు.

# కలెక్టర్‌ను కలిసిన వైసీపీ ఎమ్మెల్సీలు



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ ఆనంద్‌ను జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్, నెల్లూరు నగర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ మహమ్మద్ ఖలీల్ అహ్మద్ తదితరులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆనంద్‌కు పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు. అనంతరం ఇరువురు ఎమ్మెల్సీలు, సిటీ ఇంచార్జ్ తదితరులు జిల్లా కలెక్టర్‌తో పలు విషయాలపై కొద్దిసేపు చర్చించారు.


లోపల పేజీలో




## వీఎస్‌యూలో హెల్మెట్‌పై అవగాహన బైక్ ర్యాలీ

వెంకటాచలం మండలం కాకుటూరులోని విక్రమ సింహపురి యూనివర్సిటీ, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సంయుక్తంగా యూనివర్సిటీలో హెల్మెట్‌పై అవగాహనను కల్పించి బైక్ ర్యాలీ నిర్వహించారు.

ఇంటి నిర్మాణానికి రూ.4 లక్షలు

# పేదవాడికి చంద్రబాబు వరం



- ఎన్నికల్లో ఇచ్చిన హామీ నిలబెట్టుకున్న చంద్రబాబు
- జగన్ రూ.1.80 లక్షలిస్తే.. చంద్రబాబు రూ.4 లక్షలు ఇస్తున్నారు
- జగన్ చాలీచాలకుండా ఆరు అంకణాలు స్థలమిస్తే.. చంద్రబాబు 12 అంకణాలు పట్టణాల్లో, 18 అంకణాలు గ్రామాల్లో ఇస్తామని ప్రకటించారు

**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** సొంత కుటుంబ సభ్యులే జగన్ ని నమ్మడం లేదని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి ఫైర్ అయ్యారు. పేదవాడికి నాలుగు లక్షలతో ఇల్లు నిర్మాణానికి శ్రీకారం చుట్టారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం నిలబట్టుకున్న ఏకైక వ్యక్తి చంద్రబాబు నాయుడు అని తెలిపారు. ఎన్టీఆర్ భవన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ.. హామీలన్నిటినీ

-మిగతా 2లో

## జాతీయ పతాక ఏర్పాటు పనుల పర్యవేక్షణ


లోపల పేజీలో


# విద్యార్థి కుటుంబానికి రూ.5 లక్షల పరిహారం



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** ఇటీవల నెల్లూరు నగర పాలక సంస్థ కేఎన్ఆర్ పాఠశాలలో ప్రమాదవశాత్తు మృతి చెందిన గురు మహేంద్ర కుటుంబ సభ్యులకు ప్రభుత్వం తరపున 5 లక్షల రూపాయల నష్టపరిహారాన్ని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, నెల్లూరు నగర కార్పొరేషన్ కమిషనర్ సూర్యతేజలు మంగళవారం అందజేశారు. నెల్లూరు ఇస్కాన్ సిటీలోని నివాసం వద్దకు వచ్చి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. విద్యార్థి మృతి ఘటన బాధాకరమన్నారు. ప్రభుత్వపరంగా బాధిత కుటుంబానికి ఇంటి స్థలం అందించేందుకు కృషి చేస్తామన్నారు.

### కమిషనర్ సంతకాల ఫోర్జరీ కేసులో

# కోర్టుకు నిందుతున్ని హాజరుపరిచిన పోలీసులు

**నెల్లూరు క్రైం, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలోని కార్పొరేషన్ కమిషనర్ సంతకాని ఫోర్జరీ చేసిన ఘటన సంచలనం రేకెత్తిన సంగతి తెలిసిందే. అయితే ఈ ఘటనపై పోలీస్ ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు సిబ్బంది దర్యాప్తును ముమ్మరం చేయడం జరిగింది. నెల్లూరు నగర డిఎస్పి శ్రీనివాసులు రెడ్డి, దర్గామిట్ట సీఐ అల్తాఫ్ హుస్సేన్ ఆధ్వర్యంలో కేసును చాలెంజిగా తీసుకున్నారు. ఈ క్రమంలో పోర్జరీ కేసులో నిందితుడుగా ఉన్న శివకృష్ణను అదుపులోకి తీసుకొని విచారించిన అనంతరం పలు కోణాల్లో సమాచారాన్ని రాబట్టారు. అనంతరం అతన్ని అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరిచారు. పోలీసుల విచారణలో కమిషనర్ సంతకాని ఫోర్జరీ చేయడం వెనక ఓ కార్పొరేటర్ ఓ మాజీ కార్పొరేటర్ పాత్రపై శివకృష్ణ సమాచారం అందించినట్లు సమాచారం .ఇక ఈ కేసులో మరో ప్రధాన నిందితుడుగా ఉన్న జయవర్ధన్ ను విచారిస్తే మరిన్ని అంశాలు వెలుగులోకి వచ్చే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తుంది. అయితే కోర్టులో పరిచిన శివకృష్ణకు 14 రోజుల రిమాండ్ విధించడంతో అతనిని నెల్లూరు సెంట్రల్ జైలుకు తరలించినట్లు దర్గా మిట్ట పోలీసులు తెలిపారు. ఇది ఇలా ఉండగా కార్పొరేషన్ కమిషనర్ ఫ్రోజరీ కేసులో ప్రధాన ముద్దాయిలుగా ఉన్న వారిని త్వరలో అరెస్టు చేస్తామని పోలీసులు తెలిపారు.

# పిచ్చి మొక్కలు తొలగింపు



**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీ పరిధిలోని బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీ కమిషనరు రామకృష్ణ నగర్‌లో పంచాయతీ స్థలం ఆక్రమ కట్టడాలను అడ్డుకున్నారు. బుచ్చిరెడ్డిపాలెం అంబేద్కర్ భవనం ఎదురుగా ఉన్న పాత గ్రామ పంచాయతీ స్థలంలో బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీ భవన నిర్మాణం పనులు నిలిచిపోయి అక్కడ పిచ్చి మొక్కలు, గడ్డి వీపరితంగా గమనించి పారిశుద్ధ్య సిబ్బందిచే తొలగించారు. స్థానిక గర్ల్స్ హైస్కూల్ సందర్శించి అక్కడ మరుగుదొడ్ల నుండి వెళ్ళే నీటి పారుదల డ్రైనేజి నిర్మాణం కోసం, ప్రహరీ నిర్మాణం కోసం పరిశీలించి, అలాగే పిల్లల భోజనం చేస్తున్న సమయం, అన్ని సదుపాయాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని, అందుకు ఎలాంటి సహాయ సహకారాలైనా అందిస్తామని ప్రధానోపాధ్యాయురాలు తెలియజేశారు. అలాగే సీహెచ్‌సీ హాస్పిటల్ పరిశీలనలో భాగంగా డాక్టర్ పద్మజతో కలసి హాస్పిటల్లోని వార్డులు పరిశీలించారు. అక్కడ ప్రస్తుతం ఉన్న రోగులను ఆరోగ్య పరిస్థితులను తెలుసుకున్నారు. అలాగే 20 వార్డులలో ప్రతి రోజు డోర్ టు డోర్ చెత్త సేకరణ, కాలానుగుణ వ్యాధులపై ప్రత్యేక పారిశుద్ధ్యం నిర్వహించారు.

# అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌ను ప్రారంభించిన కోటంరెడ్డి



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 36వ డివిజన్, రామయ్య బడి ఏరియాలో సుమారు 1.10 కోట్ల రూపాయల నిధులతో అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌ను ప్రారంభించిన నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, నెల్లూరు నగర కమీషనర్ సూర్య తేజ, మాజీ మేయర్ నంది మండలం భానుశ్రీ, తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి దొడ్డపనేని రాజా నాయుడు, డిప్యూటీ మేయర్ పోలుబోయిన రూప్ కుమార్ యాదవ్ తదితరులు ప్రారంభించారు. ఈ సందర్భంగా రూరల్ ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్యసదుపాయాలు అందించే విధంగా నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఉండే విధంగా స్థానిక శాసనసభ్యుడిగా కృషి చేస్తామన్నారు. ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ గత 35 ఏళ్లుగా తన స్నేహితుడని. నెల్లూరు రూరల్ లో మెరుగైన వైద్య సదుపాయాలు అందించేందుకు వారి సహాయ సహకారాలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఊరందూరు సురేంద్ర బాబు, అబ్దుల్ రసూల్, పూడి ఆనంద్, మునీర్, శశిధర్, చెంగలపట్టు శేఖర్, కుమార్ హరి కుమార్, అబూబకర్, ధనుంజయ, షణ్ముగం, నందిపాటి శ్యామ్, ఇజ్రాయెల్, సింహాచలం, మారుతి, సుభాష్, గోపి, రామారావు, బండి రమేష్, పునీత్ రాజ్, శ్రోణిత్, నారాయణ రావు, లక్ష్మి సుగుణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి నిర్మాణానికి రూ.4 లక్షలు పేదవాడికి చంద్రబాబు వరం

(మొదటి పేజీ తరువాయి)

సీఎం చంద్రబాబు నాయుడు అమలు చేస్తున్నారన్నారు. రాష్ట్ర ఖజానాని జగన్ ఖాళీ చేసినా.. చంద్రబాబు ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇస్తున్నారు – ప్రభుత్వం ఏర్పడి రెండో నెల గడవకముందే.. రెండో హామీని కూడా అమలు చేశాం. టీడీపీ హయాంలో రాష్ట్రంలో 8 లక్షల ఇల్లు నిర్మిస్తే.. ఒక్క నెల్లూరుకి 40 వేల ఇల్లు మంజూరు చేసి కట్టించాం. అల్లిపురం, వెంకటేశ్వరపురం లో ఉండే ఇల్లు పూర్తి చేశాం.. వైసీపీ హయాంలో ఒక్కరికీ కూడా ఇల్లు ఇవ్వలేదని, ఉచితంగా ఇల్లు ఇస్తామని చెప్పి.. లబ్ధిదారులకు జగన్ పంగనామం పెట్టాడన్నారు. టీడీపీకి మంచి పేరు వస్తుందని ఉద్దేశంతో టిడ్కో ఇళ్లను లబ్దిదారులకు ఇవ్వకుండా వైసీపీ ప్రభుత్వం ఆపేసిందన్నారు. జగనన్న కాలనీల పేరుతో లోతట్టు ప్రాంతాలలో ఇల్లు ఇచ్చి.. మాజీ మంత్రి అనిల్ ప్రజలను మోసం చేశాడని, 2019 ఎన్నికల సమయంలో 12 అంకణాలు కేంద్ర ప్రభుత్వ సహకారంతో చంద్రబాబు రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తున్నారని వెల్లడించారు. ఎన్నికల సమయంలో 12 అంకణాలు స్థలం ఇస్తానని చెప్పిన అనిల్ కుమార్ యాదవ్ ప్రస్తుత అడ్రస్ లేకుండా పోయారని మండిపడ్డారు. సామాన్య, మధ్య తరగతి కుటుంబాలతో పాటు జర్నలిస్టులకు సైతం ఇల్లు నిర్మించి ఇచ్చేందుకు చంద్రబాబు సముఖత వ్యక్తం చేస్తున్నారని వివరించారు. సమావేశంలో మాజీ కార్పొరేటర్ ఉచ్చి భువనేశ్వర్ ప్రసాద్, కువ్వారపు బాలాజీ, అంచూరు శ్రీనివాసులు నాయుడు, మొహిద్దీన్, పెంచల చౌదరి, నాగేంద్ర పాల్గొన్నారు.

# ఆన్‌లైన్ ముఠాల పట్ల అప్రమత్తంగా ఉండండి

(మొదటి పేజీ తరువాయి)

ఎస్ఎమ్ఎస్ పంపుతారని, మీకు ఏమైనా సందేహాలు ఉంటే ఎలక్ట్రిసిటీ అధికారికి ఫోన్ చేయండని ఒక నెంబర్ ఇస్తారన్నారు. ఈ విధంగా మెసేజ్ వస్తుంది. మనం బిల్లు చెల్లించి ఉన్న ఇంకా చెల్లించకపోయినా ఎస్ఎంఎస్ చూస్తానే సహజంగా కొంచెం భయమేస్తుందని, వెంటనే ఎస్ఎంఎస్‌లో ఉన్న ఫోన్ నెంబర్‌కు ఫోన్ చేస్తాం.. అవతల వ్యక్తి ఎలక్ట్రిసిటీ అధికారిగా పరిచయం చేసుకుంటారని, మీరు భయపడాల్సిన పనిలేదని చెప్పి ఓ ఆన్‌లైన్ లింక్ పంపిస్తున్నాను, ఆ లింకు ద్వారా మీరు బిల్లు కట్టవచ్చని చాలా అభిమానంగా చెప్తారన్నారు. కరెంటు కట్ చేస్తారని భయంతో ఉన్న ప్రజలు ఆ లింకును క్లిక్ చేసి డబ్బులు చెల్లిస్తారన్నారు. మనం డబ్బు పంపిన లింకు ద్వారా సైబర్ నేరగాళ్లు వెంటనే మన అకౌంట్‌లోని డబ్బులు ఖాళీ చేస్తున్నారన్నారు. డబ్బు కట్ అయిన తర్వాత మనకు బ్యాంకు నుంచి ఎస్ఎంఎస్ వచ్చినప్పుడు కానీ మనకు తెలిసే అవకాశం ఉండదన్నారు. తర్వాత బ్యాంకుకు పోయి ఫిర్యాదు చేసినా.. పోలీసులకు ఫిర్యాదు చేసినా.. ఏమి చేయలేని పరిస్థితి ఏర్పడుతుందని, తాజాగా ఈ తరహా ఎస్ఎంఎస్ రావడం మొదలైందన్నారు. ఒక పద్ధతి ప్రకారం మోసం చేయడమే లక్ష్యంగా చేసుకొని బ్యాంక్ అకౌంట్‌లోని డబ్బులు దోచుకునే కొత్త రకం మోసాల విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండటమే అవసరమని ఎస్ఈ తెలిపారు. అనధికారకంగా వచ్చే లింకులను ఓపెన్ చేయకుండా ఉండాలని, అనుమానం ఉన్నప్పుడు వెంటనే తమ కార్యాలయాలకు ఫిర్యాదు చేయడం మంచిదన్నారు. అదే విధంగా ఏదో ఒక నెంబర్ నుంచి మీ కరెంట్ కనెక్షన్ కట్ చేస్తామని ఎస్ఎంఎస్ రాగానే తమ సిబ్బందిని సంప్రదించి నిజా నిజాలు తెలుసుకోవడం అవసరమని ఎస్ఈ తెలిపారు. ఈ తరహా మోసాలు ఎక్కువగా ఉన్నాయని వినియోగదారులు జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. జిల్లాలోని అధికారులను కూడ అప్రమత్తం చేశామని, అలాగే ప్రజలను చైతన్యపరిచేందుకు ఈ సమావేశం నిర్వహించినట్లు తెలిపారు.

# రేపు పింఛన్ల పంపిణీ

(మొదటి పేజీ తరువాయి)

చేశామని, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలకు గతంలో రూ.3 వేలు చెల్లిస్తుండగా, ప్రస్తుతం రూ.1000 పెంచి రూ.4 వేలు అందిస్తున్నట్లు చెప్పారు. అలాగే వికలాంగులకు గతంలో రూ.3 వేలు చెల్లిస్తుండగా, ప్రస్తుతం రూ.6 వేలు, రూ.5 వేలు చెల్లిస్తున్న కిడ్నీ డయాలసిస్ రోగులకు రూ.10వేలు, రూ.5 వేలు అందుకుంటున్న దీర్ఘకాలంగా అవయావలు పని చేయక మంచానికి పరిమితమైన వికలాంగులకు ఏకంగా రూ.15 వేలను అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. సుమారు 33145 మంది వికలాంగులు, సుమారు 500 వరకు దీర్ఘకాలికంగా మంచానికి పరిమితమైన వికలాంగులకు పెంచిన పింఛన్ల పెంపు వల్ల ప్రయోజనం చేకూరిందని పీడీ చెప్పారు.

# జాతీయ పతాక ఏర్పాటు పనుల పర్యవేక్షణ



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో స్థానిక ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేయనున్న 100 అడుగుల జాతీయ పతాకం, సెల్ఫీ పాయింట్ వాటర్‌ఫ్లో కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి కుమార్తె సంహిత రెడ్డి డిజైన్ చేశారు. అనంతరం మంగళవారం అక్కడ జరుగుతున్న పనులను పర్యవేక్షించారు. అనంతరం సంహితరెడ్డి మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరిలో జాతీయ భావం పెరగాలని తన తండ్రి కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి సొంత నిధులతో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నారని తెలిపారు. జాతీయ పతాకం, సెల్ఫీ పాయింట్, వాటర్ ఫ్లో సంబంధించిన పూర్తి డిజైన్ కూడా తానే చేయడం విశేషం. ఇవి ఆగస్టు 14 తేదీలోపు ప్రారంభించాలని పనులు వేగవంతం చేస్తున్నారు. కావలి పట్టణానికే ఇది ఒక తలమాణికమని నెటిజెన్లు తెలుపుతున్నారు. కార్యక్రమంలో కావలి టీడీపీ పట్టణ నాయకులు గుత్తికొండ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# జన సైనికుడు ప్రసాద్ మరణం దిగ్భ్రాంతికరం



**నెల్లూరు జెడ్పీ, మేజర్‌న్యూస్ :** సర్వేపల్లి నియోజకవర్గం చిన్న చెరుకూరు జన సైనికులు ప్రసాద్ తోటపల్లి గూడూరు వద్ద జరిగిన ప్రమాదంలో ప్రమాదవశాత్తు మరణించారు. నిన్న రాత్రి ప్రభుత్వ హాస్పటల్‌లో వారి మృతదేహాన్ని జనసేన నాయకులు వేములపాటి అజయ్, గునుకుల కిషోర్, నూనె మల్లికార్జున యాదవ్, కృష్ణారెడ్డి, రవి, కిషోర్ తదితరులు సందర్శించి వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. చిన్న వయసులోనే తల్లిదండ్రులను కోల్పోయినా.. తనకి ఎవరూ లేకపోయినా.. మా అన్న పవన్ కళ్యాణ్ ఉన్నారు.. మాది జనసేన కుటుంబం అని కాలరెత్తి నిన్నటి సార్వత్రిక ఎన్నికల్లో కూడా జెండా పట్టి మాతో నడిచిన జనసైనికుడు ప్రసాద్ ఇక లేరు అనే మాట నమ్మలేకున్నామన్నారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని కోరారు. ప్రభుత్వ హాస్పిటల్‌లో మహాదేహాన్ని పరిశీలించి ప్రమాదానికి గల కారణాన్ని అడిగి తెలుసుకుని పోలీసులు విచారించి తగు న్యాయం చేయాలన్నారు.

# ఎమ్మెల్యే సుజనా చౌదరిని కలిసిన కంచర్ల



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణ బీజేపీ రైతు నాయకుడు కంచర్ల మురళి మంగళవారం రేణిగుంట విమానాశ్రయంలో విజయవాడ పశ్చిమ శాసనసభ్యులు సుజనా చౌదరిని రేణిగుంట విమానాశ్రయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువుతో సత్కరించారు. అనంతరం కొద్దిసేపు వారితో మాట్లాడడం జరిగింది. కార్యక్రమంలో కంచర్ల మురళితో పాటు బీజేపీ నాయకులు కూడా ఉన్నారు.

# చౌకీచర్లలో అర్హులకు అందని ఉపాధి హామీ పనులు

**విచారించి పనులు కల్పించాలని జడ్పీ సీఈఓని కోరిన చౌకీచర్ల గ్రామస్తులు**



**నెల్లూరు (జడ్పీ), మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా, విడవలూరు మండలం చౌకీచర్ల గ్రామంలో అర్హులకు అందని ద్రాక్షలాగా ఉపాధి హామీ పనులు జరిగాయని, విచారించి అర్హులకు పని కల్పించాలని జడ్పీ సీఈవో కన్నమనాయుడుని చౌకీచర్ల గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబీకులు కోరారు. నెల్లూరు నగరంలోని స్థానిక జిల్లా పరిషత్ కార్యాలయంలో మంగళ వారం చౌకీచర్ల గ్రామస్తులు జడ్పీ సీఈఓని కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మాజీ ఎమ్మెల్యే అండతో స్థానిక ఫీల్డ్ అసిస్టెంట్ అర్హులైన వారికి ఉపాధి హామీ పనులు చూపించకుండా, స్థానిక వైకాపా కార్యకర్తలకు, ఉద్యోగులకు, పనిచేయని వాళ్లకు, చనిపోయిన వాళ్ల పేర్లు రాసుకొని లక్షల్లో ఉపాధి హామీ నిధులు దుర్వినియోగం చేశారని ఆరోపించారు. గ్రామంలో కనీసం అర్హులైన ఒక్కరికి కూడా 100 రోజుల ఉపాధి హామీ పనులు చూపించలేదని తమ ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చౌకీచర్ల గ్రామంలో జరిగిన ఉపాధి హామీ పనులను పర్యవేక్షణ చేసి, విచారణ జరిపి, అందుకు బాధ్యులైన బాధ్యులైన ఫీల్డ్ అసిస్టెంట్ పై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో చౌకి చర్ల గ్రామస్తులు అంబటి సుమన్, గొర్రె తోటి వెంకయ్య, కోటయ్య, హరి, వెంకటేశ్వర్లు, చిన్న వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

## డొక్కా సీతమ్మ పేరు అభినందనీయం



**చేజర్ల, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ బడుల్లో మధ్యాహ్న భోజన పథకానికి స్ఫూర్తి ప్రధాత, అపర అన్నపూర్ణ డొక్కా సీతమ్మ పేరు పెట్టడం ఆనందంగా వుందని మడపల్లి యువసేన, యూనిట్ ఇంచార్జ్ ముళ్ళపూటి హరీష్ చౌదరి తెలిపారు. హరీష్ చౌదరి మడపల్లి గ్రామంలోని ప్రాథమిక, అంగన్వాడీ స్కూల్ నందు మంగళవారం మధ్యాహ్న భోజన కార్యక్రమంలో పాల్గొని పిల్లలకి స్వీట్, అరటిపండు ఇచ్చి దగ్గర వుండి వడ్డించారు. రోజువారీగా పిల్లలకి ఇలాగే మంచి పౌష్టిక ఆహారం అందించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులను కోరారు. ఈ కార్యక్రమంలో యువనాయకులు శ్రీనాథ్, బీజేవైఎం ఉపాధ్యక్షుడు శివారెడ్డి, వినయ్, వెంకటకృష్ణ, భాను ప్రకాష్ పాల్గొన్నారు.

**గోడౌన్ల నిర్మాణాలపై ప్రభుత్వం చేపట్టిన**

# చర్యలు వివరించండి : వైసీపీ ఎంపీ బీఎంఆర్



**నెల్లూరు (వైద్యం), మేజర్‌న్యూస్ :** 2020-2024 ఆర్థిక సంవత్సరం మధ్యకాలంలో గోడౌన్ల నిర్మాణాలు, లక్ష్యాలు, ప్రభుత్వం చేపట్టిన చర్యలపై రాజ్యసభలో వైసీపీ ఎంపీ బీద మస్తాన్ రావు యాదవ్ సంబంధిత శాఖ కేంద్రమంత్రిని ప్రశ్నించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అడిగిన ప్రశ్నకు కేంద్ర వినియోగదారుల వ్యవహారాల, ఆహారం అండ్ పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ వ్యవహారాల శాఖ మంత్రి నిముబెన్ జయంతి భాయ్ బంభానియా సమాధానమిస్తూ ఫుడ్ అండ్ పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ మంత్రిత్వశాఖ కొన్ని రాష్ట్రాలతో పాటు ఈశాన్య ప్రాంతం (ఎన్ఈఆర్)లో సామర్థ్యాన్ని పెంపొందించడంపై దృష్టి సారించి గోడౌన్ల నిర్మాణం కోసం సెంట్రల్ సెక్టార్ స్కీమ్ స్టోరేజ్ అండ్ గోడౌన్స్ ను అమలు చేస్తోందని, 2020-24 మధ్యకాలంలో ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ద్వారా నిర్మాణం కోసం భౌతిక, ఆర్థిక లక్ష్యాలను పూర్తి చేసుకోక పోవడానికి కారణాలుగా, కష్టమైన భౌగోళిక స్థానం, అననుకూలమైన ప్రదేశం, అధిక వర్షపాతం, నార్త్ ఈస్ట్‌లోని వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు భారత ఆహార సంస్థకు భూమిని అప్పగించడంలో జాప్యం, కోవిడ్ మహమ్మారి వలన నిర్మాణ పదార్థాలను తీసుకొని రావడంలో ఏర్పడ్డ జాప్యం మొదలైన అంశాలను, గుర్తించారు. ప్రాజెక్టులను పర్యవేక్షించడం కోసం ఎఫ్సీఐ హెడ్ క్వార్టర్స్, జోనల్ కార్యాలయాలు, ప్రాంతీయ కార్యాలయాలతో సమీక్ష సమావేశాలను నిర్వహించి పని పురోగతిని పర్యవేక్షిస్తుందని కేంద్ర మంత్రి తెలిపారు. భారత ఆహార సంస్థ ప్రధానంగా దేశంలో ఆహార భద్రతను కాపాడేందుకు, ప్రజా పంపిణీ వ్యవస్థ కోసం బఫర్ స్టాక్‌ను నిర్వహించడం కోసం ఆహార ధాన్యాలను నిల్వ చేస్తోందని కేంద్ర మంత్రి తెలిపారు. యఫ్సీఐలో నిల్వ సామర్థ్యం ఆహార ధాన్యాల సేకరణ స్థాయి, పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టంకు కావలసిన ఆహార ధాన్యాలుపై ఆధారపడి ఉంటుందని, ఎఫ్సీఐ నిల్వ సామర్థ్యాన్ని అంచనా వేస్తోందని, నిల్వ గ్యాప్ మదింపు ఆధారంగా నిల్వ సామర్థ్యాలు నిర్మించడం ద్వారా పెంచి లేక కిరాయికి తీసుకోబడుతాయని కేంద్ర మంత్రి తెలిపారు.

## విద్యార్థులు బాల్యం నుండే..

# సేవా గుణం అలవర్చుకోవాలి..

- స్వర్ణదీపం చారిటబుల్ ట్రస్ట్‌కు శ్రీ గాయత్రి విద్యార్థుల ఆర్థిక సాయం



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** విద్యార్థులు బాల్యం నుండే సేవా గుణం అల వర్చుకోవాలని శ్రీ గాయత్రి విద్యామందిర్ కరస్పాండెంట్ చైతన్య కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం పాఠశాల ఆవరణలో నెల్లూరుకు చెందిన స్వర్ణదీపం చారిటబుల్ ట్రస్ట్ వారిచే పలు కార్యక్రమాలు ఏర్పాటు చేయిం చారు. దివ్యాంగుల సంగీత విభావరి ఆకట్టుకుంది. విద్యార్థులు దివ్యాం గులకు, వృద్ధులకు, అనాథలకు సహాయం చేశారు. మొత్తం 11,500 రూపాయలు విరాళాలు సేకరించారు. పాఠశాల కరస్పాండెంట్ చైతన్య కుమార్ రెడ్డి చేతుల మీదుగా ట్రస్ట్ వారికి అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ వారు విద్యార్థులకు అభినందనలు తెలుపుతూ సర్టిఫికెట్లు బహుకరిం చారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చంద్రబాబు, వైస్ ప్రిన్సిపాల్ ఏడుకొం డలు, శ్రీనివాసులు, బాబు, వెంకటేశ్వర్లు, విజయలక్ష్మి, అనూష, గృహలక్ష్మి, లత, ట్రస్ట్ సిబ్బంది షేక్ రఫీ, ఉమా మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## జన సైనికుడు ప్రసాద్ మరణం దిగ్భ్రాంతికరం



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** సర్వే పల్లి నియోజకవర్గం, చిన్న చెరు కూరు జనసైనికులు ప్రసాద్ తోటపల్లి గూడూరు వద్ద జరిగిన యాక్సిడెంట్‌లో ప్రమాదవశాత్తు మృతి చెందాడు. సోమవారం రాత్రి ప్రభుత్వ హాస్పటల్ నందు వారి మృతదేహాన్ని జనసేన నా యకులు వేములపాటి అజయ్, గునుకుల కిషోర్, నూనె మల్లి కార్జున యాదవ్, కృష్ణారెడ్డి, రవి, కిషోర్ తదితరులు సందర్శించి వారి బంధు మిత్రులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. చిన్న వయసులోనే తల్లిదండ్రులను కోల్పోయినా తనకి ఎవరూ లేకపోయినా అన్నలాంటి పవన్ కళ్యాణ్ ఉన్నారు. మాది జనసేన కుటుంబమని కాలరెత్తి నిన్నటి సార్వత్రిక ఎన్నికల్లో కూడా జెండా పట్టి మాతో నడిచిన జనసైనికుడు ప్రసాద్ ఇక లేరు అనే మాట నమ్మలేకున్నామని, వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని కోరుకున్నామని తెలిపారు. ప్రభుత్వ హాస్పిటల్ నందు మృతదేహాన్ని పరిశీలించి ప్రమాదానికి గల కారణాన్ని అడిగి తెలుసుకుని పోలీసులు విచారించి తగు న్యాయం చేయవలసిందిగా తెలిపి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## పోలీస్, విద్యుత్ శాఖల అధికారులకు ఘనసన్మానం

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులో ఇటీవల పెద్దఎత్తున నిర్వహించిన శ్రీశ్రీశ్రీ హనుమాన్‌శోభాయాత్రకు సంపూర్ణసహకారమందించిన పోలీస్, విద్యుత్ శాఖల అధికారులను నిర్వాహకులు మంగళవారం ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. శోభాయాత్ర పెద్దఎత్తున నిర్వహించగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండేలా విధులు నిర్వహింప జేసిన స్థానిక డిఎస్పి ఎన్.కోటారెడ్డి, ఎస్ఐ ముత్యాలరావులను నిర్వాహ కులు పోలీస్ కార్యాలయంలో ఘనంగా శాలువాలు, పుష్పగుచ్చాలతో సన్మానించి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం వారు విద్యుత్ కార్యాలయా నికెళ్ళి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి.జనార్ధన్, ఏడియి సురేష్, ఏయిలను శాలు వాలు, పుష్పగుచ్ఛాలతో ఘనంగా సన్మానించారు. శోభాయాత్రసందర్భంగా విద్యుత్‌సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండేలా చర్యలు తీసుకున్న వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శోభాయాత్ర నిర్వాహకులు లక్ష్మిరెడ్డి, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## సెక్టార్ సమావేశానికి హాజరైన జిల్లా అధికారి



**నెల్లూరు (వైద్యం), మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలోని కపాటిపాలెం పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం జరిగిన సెక్టార్ సమావేశానికి జిల్లా లెప్రసీ ఎయిడ్స్ టీబీ ఆఫీసర్ డాక్టర్ ఎస్ కే ఖాదర్ వలీ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన లెప్రసీ సర్వే, సీజనల్ వ్యాధుల, టిబి వ్యాధి, అడల్ట్ బీసీజీ వాక్సినేషన్, ఇతర ఆరోగ్య కార్యక్ర మాల గురించి అన్ని లక్ష్యాలను కచ్చితంగా సాధించాలని సమీక్ష నిర్వ హించారు. కార్యక్రమంలో పట్టణ ఆరోగ్యకేంద్రం డాక్టర్ కళ్యాణ్, డీఆర్టీబి కోఆర్డినేటర్ శ్రావణ్ కుమార్ ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

# పసుపులేటి దంపతుల సౌజన్యంతో పాఠశాలకు గ్రిల్ గేట్ ఏర్పాటు





**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు మండలం విశ్వనాథరావుపేట పంచాయతీ కొత్తూరు గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో పసుపులేటి హర్ష భరత్ జ్ఞాపకార్థం వారి తల్లిదండ్రులు పసుపులేటి లక్ష్మి సాయిబాబా ఏర్పాటు చేసిన గ్రిల్ గేటును మంగళవారం మండల విద్యాశాఖ అధికారులు పిఎల్ నరసింహారావు జయమ్మల ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పాఠశాలలో మెరుగైన మౌలిక వసతులు ఏర్పాటుకు స్థానిక గ్రామస్తులు లక్ష్మీ సాయి బాబాలు తమ కుమారుడు జ్ఞాపకార్థం పాఠశాలకు గ్రిల్స్ బహుకరించే ముందుకు రావడం అభినందనీయమని వారు పేర్కొన్నారు. అనంతరం పూర్వపు ప్రధాన ఉపాధ్యాయులు గంగాధర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో మంచి విద్యాబోధన అందించడం జరుగుతున్నదని తెలియజేశారు. అలాగే విశ్వనాథరావుపేట పంచాయతీలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల నందు ప్రభుత్వం ఏర్పాటు చేసిన జూనియర్ కళాశాలలో విజ్ఞానవంతమైన విద్యాబోధన అందించడం జరుగుతున్నదని అందుకు నిదర్శనంగా తమ కళాశాల నుండి ఇద్దర ఎంసెట్ పరీక్షలు వ్రాయగా వారిద్దరికీ అగ్రికల్చర్ బీఎస్సీకి ఎంపికయ్యారని తెలియజేశారు.

తమ కళాశా లలో పాఠ్యాంశాల తోపాటు ఎంసెట్ ఉత్తీర్ణుల య్యే విధంగా శిక్షణ ఇస్తామని తెలియజేశారు. అనంతరం పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని మండల విద్యాశాఖ అధికారులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కొండ బిట్రగుంట పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రసాదరావు, చెంచులక్ష్మి పురం పాఠశాల ప్రధానోపాధ్యాయులు లుర్దు రాజు, కొత్తూరు పాఠశాల ప్రదా నోపాధ్యాయని శారద, సహో పాద్యాయని విజయ, విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఘనంగా వీర అభయ ఆంజనేయ స్వామి వేడుకలు

- బలిజ జన సేవా సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు
- ముఖ్య అతిథులుగా పాల్గొన్న సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** గత ఐదేళ్లపాటు రాష్ట్రంలో, సర్వేపల్లి నియోజకవర్గంలో సాగిన అరాచక, విధ్వంస, రాక్షస పాలనను పారద్రోలిన వీర అభయాంజనేయ స్వామి.. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో పరుగులు పెట్టించేందుకై పాలకులకు శక్తిసామర్థ్యాలను రాష్ట్ర ప్రజలకు అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలను ప్రసాదించాలని ఆంజనేయస్వామిని మనసారా వేడుకున్నట్లు మాజీ మంత్రి, సర్వేపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పేర్కొన్నారు. పొదలకూరు పట్టణంలోని మారుతి నగర్ నందు వెలసి ఉన్న శ్రీ వీర అభయాంజనేయ స్వామి దేవస్థానంలో 9వ మంగళవారం పురస్కరించుకొని బలిజ జన సేవా సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజాలు నిర్వహించారు. ఆలయ పండి తులు వేదమంత్రాలు నడుమ పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం బలిజ జన సేవా సంఘం నేతలతో కలసి భక్తులకు అన్నదాన వితరణ చేశారు.

# కిల్కారి మొబైల్ అకాడమీ అవగాహన కార్యక్రమం




**నెల్లూరు (వైద్యం), మేజర్‌న్యూస్ :** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో డీఎం అండ్ హెచ్‌ఓ డాక్టర్ ఎం.పెంచలయ్య అధ్యక్షతన జిల్లాలోని పట్టణ/ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పనిచేస్తున్న ఆశ నోడల్ అధికారులకు కిల్కారి మొబైల్ అకాడమీ సేవలపై అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమానికి హాజరైన ఆశ నోడల్ అధికారుల ఉద్దేశించి డీఎం అండ్ హెచ్‌ఓ మాట్లాడుతూ.. మాత శిశు మరణాల నియంత్రణ లక్ష్యంగా కిల్కారి మొబైల్ సేవలు, వాయిస్ కాల్ సేవలతో మాత శిశు ఆరోగ్యానికి భద్రత, గర్భిణీలు బాలింతలు శిశువుల ఆరోగ్యంపై భారత ప్రభుత్వం ప్రత్యేకమైన దృష్టి సారించిందని అన్నారు. గర్భిణీ స్త్రీలు, బాలింతలు తీసుకోవలసిన జాగ్రత్తలు పాటించవలసిన ఆరోగ్య నియమాలు వైద్య పరీక్షలు తదితర అంశాలపై అప్రమత్తం చేసేందుకు కిల్కారి ప్రభుత్వం రూపకల్పన చేసిందన్నారు. ఆశా కార్యకర్తలలో విజ్ఞానాన్ని బలోపేతం చేయడం ద్వారా మెరుగైన మాతశిశు ఆరోగ్య సంరక్షణ సేవలు ప్రతి గర్భవతికి అవగాహన కల్పించే దిశగా ఆశావర్కర్లు కృషి చేయవలసి ఉంటుందని జిల్లా డీఎం అండ్ హెచ్‌ఓ డాక్టర్ ఎం.పెంచలయ్య సూచించారు. ఈ కార్యక్రమంలో ఎల్డీ రవీంద్ర, నేషనల్ టీం కన్సల్టెన్సీ శ్రీలంక పల్లి రాజు, రాష్ట్ర ప్రోగ్రాం మేనేజర్ డాక్టర్ ఏ ఉమామహేశ్వరి, డిఐఓ కే.కీర్తి, కేఎంఏ ప్రోగ్రాం ఆఫీసర్ బి.శ్రీనివాసరావు, డిఈఎంఓ కే కనకరత్నం, బి.రమేష్, జి.మంజుల, కే.సునీత తదితరులు పాల్గొన్నారు.

# సీఎం, డిప్యూటీ సీఎం, ఎమ్మెల్యే చిత్రపటాలు బహుకరణ



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని డేగపూడి గ్రామపంచాయతీ సచివాలయంలో మంగళవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, సర్వేపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి చిత్ర పటాలు బహుకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మద్దినేని భాస్కర నాయుడు పొదలకూరు మండలం తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు గంటా మల్లికార్జున యాదవ్ నోటి శ్రీనివాసులు రెడ్డి, దాసినేని శ్రీను చౌదరి, నోటి పెంచల్ రెడ్డి, పరంధామ రాజు, సోంపల్లి రాఘవేంద్ర, కట్ట శివ చీడదల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## జనహిత వాత్సల్య ఆశ్రమం నిర్వాహకులకు పరామర్శ



**నెల్లూరు (వైద్యం), మేజర్‌న్యూస్ :** నెల్లూరు జనహిత వాత్సల్య అనాథ బిడ్డల ఆశ్రమం నిర్వాహకులు, ఆర్గనైజింగ్ సెక్రెటరీ జీవి సాంబశివరావును మంగళవారం జిల్లా ఏపీ హంస అధ్యక్షులు చేజర్ల సుధాకర్ రావు పరామర్శించారు. జనహిత వాత్సల్య ఆశ్రమంలో పిల్లల అభ్యున్నతికి పాటుపడుతూ ఆ ప్రాంతంలో నివాసం ఉంటూ సేవలందిస్తున్న సాంబశివరావు గుండె సంబంధిత అనారోగ్య సమస్యతో అపోలో హాస్పిటల్లో చరణ్ విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో అత్యవసర వైద్యంలో భాగంగా ఆయన స్టంట్ వేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఏపీ హంస అధ్యక్షులు చేజర్ల సుధాకర్ రావు, మానవసేవయే మాధవసేవ టీం నిర్వాహకులు ఆర్.ఇందిరా, అరవ పరిమళ, కల్పం శ్రీనివాసులు, బి.విజయమ్మ తదితరులు సాంబశివరావు ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## డెంగ్యూ, డయేరియాపై అవగాహనా సదస్సు



**జలదంకి, మేజర్‌న్యూస్ :** జలదంకి ఆరోగ్యశాఖ కేంద్రం పరిధిలోని చామదల గ్రామంలో జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల నందు విద్యార్థినీ విద్యార్థులకు దోమలు, అతిసార నివారణ పైన హెల్త్ ఎడ్యుకేటర్ ఎన్. హరిప్రసాద్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మురికి నీరు, మంచినీటి నిల్వలలో మలేరియా, డెంగీ, బోదకాలు, మెదడు వాపును కలుగచేసే దోమలు పెరిగి వ్యాధులను కలుగచేస్తున్నాయని తెలిపారు. వారానికి ఒకసారి వాటిని శుభ్రపరచు కొని, ప్రతి శుక్రవారం నాడు ఫ్రైడే డ్రైడేగా పాటిస్తే దోమ కాటు ద్వారా వచ్చే విష జ్వరాలను అరికట్ట వచ్చునని పాటల ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ టీ. లక్ష్మి నర్సయ్య మాట్లాడుతూ.. పరిశుభ్ర మైన నీరు, ఆహారం తీసుకోవడం ద్వారా నీళ్ల విరేచనాలు కాకుండ చూసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ సుబ్రహ్మణ్యం పాఠశాల ఉపాధ్యాయులు మల్యాద్రి, సలీం, ఆరోగ్యం కార్యకర్త షాహిద, ఆశా కార్యకర్తలు తిరుపతమ్మ నాగమణి, పద్మావతి, ఆదిలక్ష్మీ పాల్గొన్నారు.

# డిగ్రీ కళాశాలలో అకడమిక్ సుసంపన్నం కార్యక్రమం

**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో జవహర్ భారతి డిగ్రీ కళాశాలలో మంగళవారం విద్యార్థుల కొరకు స్టూడెంట్ అకడమిక్ ఎన్రిచ్మెంట్ ప్రోగ్రామ్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి సెల్ఫ్ ఫైనాన్స్ డైరెక్టర్ డాక్టర్ ఆర్.మాల్యాద్రి అధ్యక్షత వహించి కళాశాల ప్రాముఖ్యతను వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.సుబ్రహ్మణ్యం నాయుడు పాల్గొని కళాశాల విద్యార్థుల కోసం తీసుకుంటున్న ప్రణాళికలను గూర్చి క్షుణ్ణంగా వివరించారు. అకడమిక్ అడ్వైజర్, మెంటర్‌గా నూతనంగా నియమితులైన డాక్టర్ జె.కృష్ణ ప్రసాద్ బాబు స్టూడెంట్ ఎన్రిచ్మెంట్ ప్రోగ్రామ్‌ను ప్రారంభిస్తూ, విద్యార్థులకు కేవలం సిలబస్‌ను బోధించడమే కాకుండా వారికి వారాంతపు పరీక్షలు, సెమినార్స్ నిర్వహించడం, వ్యాసరచన పోటీలు మొదలగు అంశాలలో శిక్షణను అందించి




పోటీలను నిర్వహించడం, ప్రత్యేక ప్రణాళిక ద్వారా పోటీ పరీక్షలకు శిక్షణను అందించడమే కాకుండా సందేశాత్మక చిత్రాలను ప్రదర్శించి విద్యార్థులను ఉత్తేజపరచడం లాంటి కార్యక్రమాలు చేపట్టి తద్వారా విద్యార్థులను సమగ్రమైన జ్ఞానవంతులుగా తీర్చిదిద్దుతామని చెప్పారు. దీనికి విద్యార్థులు, అధ్యాపకులు సహకరించాలని కోరారు. చివరిగా సెల్ఫ్ ఫైనాన్స్ డిప్యూటీ డైరెక్టర్ టీవీ రమణ వందన సమర్పణతో ఈ కార్యక్రమం ముగిసింది.

# చిలకపాడులో విద్యార్థులకు ప్రోత్సాహాలు పంపిణీ



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మర్రిపాడు మండలంలోని చిలకపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదివి మొదటి అత్యధిక

## పాఠశాల అభివృద్ధిలో తోడ్పడుతున్న ఎన్నారై కేవీఆర్

మార్పులు సాధించిన నలుగురు విద్యార్థులకు ఆ పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థి, ఎన్నారై క్రిష్టిపాటి వెంకటరమణారెడ్డి ప్రోత్సాహాలు మంగళవారం అందజేశారు. పాఠశాల అభివృద్ధిలో విద్యార్థులకు అండగా నిలుస్తున్న ఎన్ఆర్ఐ రమణారెడ్డిని ఉపాధ్యాయులు విద్యార్థులు పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్క విద్యార్థి విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి ఎదగాలని విద్యార్థులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. గ్రామీణ స్థాయి పాఠశాలల్లో చదివిన విద్యార్థులే నేడు ఉన్నత స్థాయిలో ఉన్నారనేది ప్రతి ఒక్కరూ గమనించాలన్నారు. అందువలన విద్యార్థులు ఉపాధ్యాయుల సహకారంతో విద్యను నిర్లక్ష్యం చేయకుండా చదువుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ధనలక్ష్మి ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు చిలకపాడు పంచాయతీ మాజీ సర్పంచ్, టిడిపి నాయకులు క్రిష్టిపాటి మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వసతిగృహాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన వైద్యాధికారిణి డాక్టర్ అస్మా

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి ఆదేశాల మేరకు ఆత్మకూరు పట్టణంలో మంగళవారం స్థానిక అర్బన్ ప్రాథమికారోగ్యకేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ షేక్ అస్మా పలు ప్రభుత్వం వసతిగృహాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయా హాస్టళ్ళలో వంట గదులను, వంటలను, మౌళిక వసతులను ఆమె పరిశీలించారు. రికార్డులను కూడా పరిశీలించారు. వసతిగృహసంక్షేమాధికారులతో వివరాలు చర్చించారు. విద్యార్థులతో ఆమె ప్రత్యేకంగా మాట్లాడారు. అందరూ వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని, చేతులు శుభ్రంగా ఉంచుకోవాలని, తాజాగా ఉండే కూరగాయలనే వినియోగించాలని, వేడిగా ఉండే ఆహారాన్ని విద్యార్థులకు అందించాలని ఆమె కోరారు. వంటశాలల్లో ఈగలు, దోమలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె సూచించారు. త్రాగునీరు పరిశుభ్రంగా ఉండాలని, మున్సిపల్ నుండి సరఫరా అయ్యే నీరుకానీ, ఆర్వో ప్లాంటు నుండి వచ్చే నీరు మాత్రమే త్రాగాలని ఆమె కోరారు. డాక్టర్ అస్మా మరుగుదొడ్లు పరిశీలించి పలు సూచనలు చేశారు. కొన్ని హాస్టళ్ళలో మరుగుదొడ్లు అపరిశుభ్రంగా ఉన్నాయని ఆమె పేర్కొన్నారు. వాటిని శుభ్రపరచాలని ఆమె సూచించారు. హాస్టల్ గదులను ప్రతిరోజూ ఫెనాయిల్‌తో శుభ్రపరచాలని కూడా ఆమె సూచించారు. పిల్లలు ఎలాంటి అనారోగ్యానికి గురయినా వెంటనే దగ్గరలోని యుపిహెచ్‌సికి పంపాలన్నారు. కొన్ని హాస్టళ్ళలో కిటికీలకు మెష్‌లు లేవన్నారు. ప్రతిగదికి మెష్‌లు ఏర్పాటు చేయాలని ఆమె సూచించారు. విద్యార్థులు అనారోగ్యానికి గురైతే 108అంబులెన్స్ ద్వారా ఆత్మకూరులోని ప్రభుత్వజిల్లా ఆస్పత్రికి తరలించాలని డాక్టర్ అస్మా సూచించారు. ఈకార్యక్రమంలో ఎంపిహెచ్‌యివో సిద్ధం సుధాకర్, ఏఎన్ఎంలు బీబీజాన్, నూర్జహాన్, ఆశాకార్యకర్తలు అనిత, వరలక్ష్మి, ఆయా హాస్టళ్ళ సంక్షేమాధికారులు తదితరులు పాల్గొన్నారు.


వంటలు పరిశీలిస్తున్న వైద్యాధికారిణి డాక్టర్ అస్మా


రికార్డులు పరిశీలిస్తున్న దృశ్యం


విద్యార్థినితో మాట్లాడుతున్న వైద్యాధికారిణి

# జొన్నవాడ ఆలయ ఈవోలు సస్పెండ్



**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** మండలంలోని జొన్నవాడ గ్రామంలో వెలసియున్న శ్రీ మల్లికార్జున స్వామి కామాక్షి తాయి అమ్మవార్ల ఆలయ గతంలో పని చేసిన ఈవోలు వి.గిరికృష్ణ, దబ్బుగుంట వెంకటేశ్వర్లు సస్పెండ్ చేసినట్లు రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కామాక్షి తాగి దేవస్థానంలో నిధుల దుర్వినియోగంపై అధికారులు విచారణ చేపట్టి నిధులు దుర్యోగం చేసినట్లు దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు చర్యలు తీసుకున్నారు. అంతేకాకుండా ఆలయంలో పనిచేస్తున్న సిబ్బంది ఈవోలకు సహకరించడంతో ఇంకా మరికొందరిపై పూర్తి విచారణ చేసి చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. వీళ్ళిద్దరూ సమాచారం లేకుండా హెడ్ క్వార్టర్స్‌ను వదిలి వెళ్లకూడదని ఆదేశాలు జారీ చేశారు.

# పారిశుధ్య కార్యక్రమాలను పరిశీలించిన ఈఓపీఆర్డీ



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ మండల పరిధిలోని దేవరపాలెం గ్రామంలో జరుగుతున్న శానిటేషన్ పనులను ఈవోపీఆర్డి వి.పెంచల శ్యామ్ ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామాల్లో డ్రైనేజీలో పేర్కొన్న వ్యర్థాలను తొలగించి బ్లీచింగ్ చల్లించారు. (జిఎల్ఎస్ఆర్) గ్రౌండ్ లెవెల్ స్టోరేజ్ రిజర్వాయర్ ట్యాంక్‌లో క్లోరినేషన్ వాటర్ టెస్టింగ్ అండ్ క్లీనింగ్ చేయించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గ్రామాల్లో ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతోపాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. దోమల నివారణకు మురికిగుంటలో నీటిని నిల్వ ఉంచకుండా తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. ఇంటి పరిసరాలలో టైర్లు టెంకాయలు చిప్పల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు అదేవిధంగా కాచి చల్లార్చిన నీటిని తాగాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వేణుగోపాల్ రెడ్డి సచివాలయ సిబ్బంది, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

# దుత్తపాడులో గ్రామ పొంగళ్ళు

- మహిళా భక్తులతో ఆలయంకళకళ

**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని పిడతా పోలూరు గ్రామ పంచాయతీ దుత్తపాడు గ్రామంలో మంగళవారం గ్రామస్తులు గ్రామ దేవతలకు పొంగళ్ళు నివేదన కార్యక్రమాన్ని వైభవంగా జరిపారు. గ్రామ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ దేవతలకు భక్తులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామదేవతలు అంకమ్మ, పోలేరమ్మ, పెద్ద గూడెమ్మ, పోతురాజు స్వామికి పొంగళ్ళు పొంగించారు. ఉదయాన్నే ఇళ్ళవద్ద దేవతలకు పూజా కార్యక్రమాలు చేసి పిండి వంటలు నైవేద్యంగా పెట్టారు. బంధువులు రాకతో గ్రామం కళకళలాడుతూ కనబడింది. దేవతల గుడులను ప్రత్యేక పుష్పాలంకరణ చేశారు. ఆనవాయితీ ప్రకారం గ్రామంలో వదిలిపెట్టిన పోతులను ఇంటింటికీ తీసుకెళ్లి పూజా కార్యక్రమాలు జరిపించారు. మేళ తాళాలు, మంగళ వాయిద్యాలు, బాణాసంచా పేలుళ్లతో ఆలయం కళకళలాడింది. మహిళా భక్తులు మధ్యాహ్నం రెండు గంటలకు నివాస గృహాల వద్ద నుండి పిండి వంటలను తలపై పెట్టుకుని దేవతలను స్మరించుకుంటూ ఆలయం వద్దకు చేరుకున్నారు. ఈ పిండివంటలను నైవేద్యంగా ఆలయంలో పెట్టారు. గ్రామస్తులు ఎంతో ఉత్సాహంగా ఉల్లాసంగా పొంగళ్ళు కార్యక్రమాన్ని నిర్వహించారు. విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. గ్రామస్తులు ఈ కార్యక్రమంలో తగు జాగ్రత్తలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# సహకారసంఘం నిరుపయోగం.. క్షురకుల్లో ఆవేదనం

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు నాయీబ్రాహ్మణ సహకారసంఘం రెండున్నర దశాబ్దాల క్రితం ఏర్పాటుకాగా ఆసంఘ సభ్యులకు ఒక్కరూపాయి కూడా రుణసాయంగా లభించలేదు. ఎలాంటి ప్రయోజనం లేకుండా వృధా కాగా వారంతా వ్యధ చెందుతున్నారు. వారు తీవ్రనిరాశకులోనై సంఘం గురించే మరిచారు. ఒకటికాదు రెండుకాదు 25ఏళ్ళుగా వారంతా ఎంతో ఆశగా రుణసాయం కోసం ఆశగా ఎదురుచూసి నీరసపడిపోయారు. చేతి వృత్తిదారులయిన నాయీబ్రాహ్మణులు రుణం అందితే నేటి పరిస్థితులకనుగుణంగా బార్బర్ షాపుల ఏర్పాటుకు అవసరమైన మెటీరియల్ కొనుగోలు చేసుకోవచ్చని ఆశపడ్డారు. ఎంతగా యత్నించినా వారికి రుణసౌకర్యం కలుగలేదు. క్షౌరవృత్తినే నమ్ముకున్న వారంతా తమ సహకారసంఘం ద్వారా రుణాలు పొందుతూ తిరిగిచెల్లిస్తూ వెసులుబాటు లభిస్తుందని భావించారు. ప్రభుత్వపరంగా బీసీలకు అమలు చేసే సంక్షేమఫలాలు వారికి సక్రమంగా అందేవికాదని ఆవేదనలో ఉంటుండేవారు. 1994లో 25మంది సభ్యులతో ఆత్మకూరు మండల నాయీబ్రాహ్మణ సహకారసంఘం ఏర్పాటైంది. 1996లో ఈసంఘం సభ్యుల సంఖ్య 150కి చేరింది. కిన్నెర నరశింహరావును చైర్మన్‌గా ఎన్నుకున్నారు. అప్పటినుండి తమ సంఘీయులకు ఏదోఒక సాయమందేలా చూడాలని నరశింహరావు విశ్వప్రయత్నం చేశారు. నెల్లూరు, హైదరాబాదుల్లో తీవ్రంగా యత్నాలు సాగించారు. ఎన్నో వినతిపత్రాలు సమర్పించారు. ఒక దశలో ఒక్కో సభ్యుడికి 90వేల రూపాయల వంతున రుణం మంజూరైందని కూడా హైదరాబాదులో అధికారులు, ఫెడరేషన్ ప్రతినిధులు నరశింహరావుకు చెప్పారు. కానీ ఆరుణాలందించలేదు. ప్రభుత్వం ఆదరణ పథకం ప్రవేశపెట్టినా వారికి సక్రమంగా ఉపకరణాలు అందలేదు. తమకు సంక్షేమఫలాలు సక్రమంగా అందడంలేదని, రుణసౌకర్యం కల్పిస్తే చేతివృత్తిద్వారా ఉపాధిపొందగలమని, సక్రమంగా తిరిగి ఆ రుణాలను చెల్లించగలమని గత ఏడాది రాష్ట్రంలో నూతనంగా నాయీబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన సిద్ధవటం యానాదయ్యతో కిన్నెర నరశింహరావు మాట్లాడారు. నూతన చైర్మన్‌గా తమ సంఘానికి సాయమందించేలా చూడాలని కిన్నెర కోరగా



ఆయన హామీ ఇచ్చారు.అయినా ఫలితం లేకపోయింది. నేటి ప్రభుత్వం ఒక్కో క్షురకుడికి 10వేల రూపాయల ఆర్థికసాయమందిస్తుండగా షాపులున్నవారికి మాత్రమే వర్తింపజేశారు. ఒక్కో షాపులో ఇద్దరు, ముగ్గురుకూడా వృత్తిని సాగిస్తుండగా వారికి ఆ అవకాశం కూల లేదని వాపోతున్నారు. రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడినందున ఇప్పటికైనాతమ సహకారసంఘం ద్వారా ఏదేని సాయమందుతుందేమో చూడాల్సి ఉందని నరశింహరావు ఆశాభావం వ్యక్తం చేశారు.

# శిథిల భవనాల్లో కార్యాలయాలు

- నిలిచిపోయిన నూతనభవనాలపనులు
- దశాబ్ధందాటినా మోక్షంలేని భవనాలు
- వర్షం కురుస్తుంటే ఆందోళనకరం



నిర్మాణం నిలిచిపోయిన తహశిల్దారు కార్యాలయ భవనం

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులో ఎందరెంతగా అరిచిగీపెట్టినా, పలుకార్యాలయాలు శిధిలభవనాల్లో కాలంగడుపుతున్నా దశాబ్దాల తరబడి నూతన భవనాల నిర్మాణ పనులకు మోక్షం లభించడంలేదు. ఆత్మకూరులో వివిద ప్రభుత్వ కార్యాలయాల భవనాల నిర్మాణం పూర్తయ్యేనా, కార్యాలయాలు శిధిల భవనాలకు పరిమితమేనా అని పలువురు ప్రశ్నిస్తున్నారు. వర్షాలు కురుస్తుండడంతో అధికారులు, సిబ్బంది ఆందోళనకు గురవుతున్నారు. ఆత్మకూరులో నూతనంగా నిర్మించిన సబ్‌ట్రెజరీ కార్యాలయ భవనాన్ని అప్పటి ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి ప్రారంభించడంతో వారికి శిధిలభవనబెడద తప్పింది. అయితే అంతకన్నా కొన్నేళ్ళ ముందుగా ప్రారంభమైన ఆర్డీవో, తహశిల్దారు కార్యాలయాల భవనాల నిర్మాణాలు మాత్రం పూర్తికాకపోగా ఎన్నికలకు ముందు ఆర్డీవో కార్యాలయం భవనం పూర్తిచేసి కలెక్టర్ హరినారాయణన్ ప్రారంభించారు. ఇక తహశిల్దారు కార్యాలయ భవనం పూర్తికాలేదు. ఇటీవల ఈ విషయమై స్థానిక శాసనసభ్యులు, రాష్ట్ర దేవాదాయశాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి పనులు వెంటనే పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. ఆకాశం మేఘావృతమైతే పలు కార్యాలయాల శిధిలావస్థతో ఆయా అధికారులు, ఉద్యోగులు ఆందోళన చెందే పరిస్థితి ఏర్పడుతోంది. వర్షం కురిస్తే అధికారులు, సిబ్బంది ఆందోళన చెందుతుంటారు. వర్షం సమయంలో ఈకార్యాలయాల్లో వర్షం కురుస్తుందేమో, రికార్డులు తడిసిపోతాయేమో, కప్పులు కూలే పరిస్థితి ఏర్పడుతుందేమో అంటూ వారంతా బిక్కుబిక్కుమంటూ కాలంగడుపుతుంటారు. ఆత్మకూరులో ఎంతగా ప్రజలు అరిచిగీపెట్టినా పలు ప్రభుత్వ కార్యాలయాలు శిధిలభవనాలకే పరిమితమై అధికారులు, సిబ్బంది బిక్కుబిక్కుమంటూ కాలం గడుపుతుండడంతోపాటు విలువైన రికార్డులను భద్రం చేయడంలో ఆందోళనకు గురవుతుండేవారు. ఒకటికాదు, రెండుకాదు దశాబ్దాల తరబడి ఈకార్యాలయాల పట్ల ఉన్నతాధికారులు, పాలకులు అంతులేని నిర్లక్ష్య వైఖరి అవలంభిస్తున్నారంటూ పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. కొత్త భవనాలు నిర్మాణపనులు ప్రారంభించినా పూర్తికాకుండా ఏళ్ళతరబడి తీవ్ర జాప్యం జరుగుతున్నా తగిన చర్యలు కానరావడం లేదు. ప్రాధాన్యతాంశాలను విస్మరిస్తున్నారన్న విమర్శలు అధికంగా ఉన్నాయి. ఆకాశం మేఘావృతమైతే ఆత్మకూరు మండల రెవిన్యూకార్యాలయ సిబ్బందికి ఇబ్బందిగా మారుతుంది. నాలుగు చినుకులు పడినా భవనంలోపలికి ఉరుస్తుందని, రికార్డులు తడిసి పోతాయని వారికి అంతులేని బెంగగా ఉంటుంది. బ్రిటిష్ హాయంలో నిర్మించిన భవనంలో గతంలో నియోజకవర్గ స్థాయి తహశిల్దారు కార్యాలయం ఏర్పాటు చేసి కొనసాగించారు. అనంతరం మండల రెవిన్యూ కార్యాలయంగా కొనసాగుతుంది. దాదాపు నాలుగైదు దశాబ్దాలుగా ఈ కార్యాలయం కొనసాగుతుండగా అనేక రికార్డులు నాటినుండి నిలువ ఉన్నాయ. ఎక్కువ కాలంగా ఉన్న ఆ రికార్డులు ఏమాత్రం తడిస్తే పనికిరావు. స్థానిక సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయ భవనాలు శిధిలావస్థలో ఉండగా నాటి నాణ్యత భేష్ కాబట్టే ఇంతకాలంగా ఈ భవనాలు పధిలంగా ఉన్నాయి. అయితే పైభాగం దెబ్బతిని వర్షం కురిస్తే లోపలే నీరు పడి రికార్డులు తడిసిముద్దయ్యే పరిస్థితిగా ఉంది. ఈప్రాంగణంలోని సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం, సబ్‌ట్రెజరీ కార్యాలయం కూడా ఇదే పరిస్థితిలో ఉంటూ ఏమాత్రం నాలుగు చినుకులు పడినా రికార్డులు తడిసే పరిస్థితి నెలకొనగా సబ్‌ట్రెజరీ కార్యాలయం మాత్రం నూతనభవనంలోకి మారింది. తహశిల్దారు కార్యాలయానికి వర్షం చినుకులు లోపల పడకుండేలా కొంతలోకొంత జాగ్రత్తగా పాలిథిన్ పట్టలతో కప్పి ఉంచారు. కానీ గాలికి ఆపట్టలు కూడా జారిపోతుంటాయి. గతంలో అక్కడక్కడా తాటాకు గుడిసెల్లో నీరు పడకుండేలా ఇలాంటి పట్టలు కప్పుతుండేవారు. సాక్షాత్తు అత్యంత ప్రాధాన్యత కలిగిన, రికార్డులు అత్యంత విలువకలిగిని ఉన్నటువంటి ప్రభుత్వ మండల రెవిన్యూ కార్యాలయం ఈదుస్థితిలో ఉందంటే పాలకులు ఎంతగా నిర్లక్ష్యం చేస్తున్నారో అంటూ పలువురు విమర్శిస్తున్నారు. గతంలో ఈభవనాలను మంజూరు చేయించిన మంత్రి ఆనం రామనారాయణరెడ్డి చొరవతోనైనా తహశిల్దారు కార్యాలయ భవనాలు పూర్తవుతాయేమో చూడాల్సి ఉంది.

## ఆత్మకూరులో టౌన్‌హాల్ ఏర్పాటుకు

# చర్యలు తీసుకోవాలి

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలో ఒక పురమందిరం ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు. ఆత్మకూరు పట్టణం గ్రామపంచాయతీ స్థాయి నుండి 2012లో మున్సిపాలిటీగా మారి పలు విదాలుగా పట్టణం అభివృద్ధి చెందింది. పట్టణంలో ఏదేని చిన్నపాటి కార్యక్రమం నిర్వహించుకోవాలన్నా తీవ్ర అసౌకర్యంగా ఉంటుంది. ప్రభుత్వపరంగా కూడా ఏదేని అధ్యాత్మిక, ఇతర కార్యక్రమాలు, శిక్షణా తరగతులు నిర్వహించాలంటే ఏదో ఒక కళ్యాణమండపం, పట్టణం వెలుపలి ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజి, ఆంధ్రా ఇంజనీరింగ్ కాలేజిల్లో ఏర్పాటు చేసుకోవాల్సి ఉంది. ఆత్మకూరు నియోజకవర్గ కేంద్రంగా ఉండడంతోపాటు రెవిన్యూ డివిజన్‌గా, మున్సిపాలిటీగా అప్‌గ్రేడ్ అయింది. ప్రభుత్వ జిల్లా వైద్యశాల కూడా ఆత్మకూరులోనే ఉంది. అనేక భవనాలు, విశాలమైన రోడ్లు, డివైడర్లు, సెంట్రల్‌లైటింగ్ తదితరాలు ఏర్పాటు చేశారు. పట్టణం బాగా విస్తరించింది. కార్యక్రమాలు కూడా పెరిగిపోతున్నాయి. ఏదేని సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించుకోవాలన్నా అవకాశం లేకుండా ఉంది. చిన్నపాటి కార్యక్రమం కానీ, సభలు, సమావేశాలు జరుపుకోవాలంటే అవకాశం లేనందున తప్పకుండా ఒక పురమందిరం ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంత్కెనా ఉంది. గతేడాది వరకు మున్సిపల్ కార్యాలయం స్థానిక నేతాజిక్లబ్‌గా పిలువబడే భవనంలో నిర్వహిస్తుండగా మున్సిపల్ నూతన భవనాలు నిర్మాణం పూర్తికావడంతో అక్కడకు కార్యాలయం తరలించారు. అయితే నేతాజీక్లబ్‌నే నిర్వాహకులు పురమందరంగా భావిస్తున్నారు. కాగా అక్కడ కనీస సౌకర్యాలు లేనందున అందరూ వినియోగించుకోలేకున్నారు. ఆత్మకూరులో అవసరాన్ని గుర్తించి మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఒకపుర మందిరాన్ని ఏర్పాటు చేయాలని సర్వత్రా కోరుతున్నారు. లేదా నేతాజీక్లబ్‌నైనా కనీససౌకర్యాలతో పురమందిరంగా మార్పుచేయాలని, వెంటనే ఈవిషయంపట్ల పాలకులు దృష్టి సారించాలని పలువురు కోరుతున్నారు.

# గర్భిణీలు, బాలింతలు ఆరోగ్యంపట్ల

## అప్రమత్తంగా ఉండాలి



మహిళలకు అవగాహన కల్పిస్తున్న ఐసిడిఎస్ సూపర్‌వైజర్ నారాయణమ్మ తదితరులు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** గర్భిణీలు, బాలింతలు ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని, తగు జాగ్రత్తలు పాటించాలని, బిడ్డల సంరక్షణపట్ల ప్రత్యేక శ్రద్ధతో వ్యవహరించాలని ఆత్మకూరు ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ఎన్.కేశవ నారాయణమ్మ తదితరులు పేర్కొన్నారు. మంగళవారం ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని పేరారెడ్డిపల్లి మెయిన్ అంగన్‌వాడీ కేంద్రంలో మిషన్ 100 రోజుల కార్యక్రమంలో భాగంగా అవగాహనా సదస్సు నిర్వహించారు. ఐసిడిఎస్ సిడిపివో పి.సునీలత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో నారాయణమ్మ మాట్లాడుతూ.. గర్భిణీలు, బాలింతలు తగిన పౌష్టికాహారం తీసుకోవాలని, సకాలంలో టీకాలు వేయించుకోవాలని, తరచూ వైద్యపరిక్షలు చేయించుకోవాలని, రక్తహీనత లేకుండా జాగ్రత్తలు పాటించాలని, అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రభుత్వం ఉచితంగా సమకూర్చే పౌష్టికాహారంతోపాటు తమకు అందుబాటులో ఉండే పోషక విలువల ఆహారాన్ని తీసుకోవాలని, పుట్టే బిడ్డలకు 6నెలల వరకు తల్లిపాలు ఇవ్వాలని, అనంతరం అదనపు ఆహారం ఇవ్వాలని ఆమె సూచించారు. బాల్యవివాహాల వలన కలిగెడి అనర్ధాలను కూడా ఆమె వివరించి తమ పరిధిలో ఎవరైనా బాల్యవివాహాలకు పాల్పడుతుంటే వెంటనే తమకు సమాచారం ఇవ్వాలని కూడా నారాయణమ్మ కోరారు. ఈకార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు నాగేశ్వరమ్మ, కస్తూరి, విజయలక్ష్మి, అంగన్‌వాడీ కార్యకర్తలు ఏ.మస్తానమ్మ, నారాయణమ్మ, వేణుకుమారి, ఏఎన్‌ఎం రాజేశ్వరి, ఆశా కార్యకర్తలు మస్తానమ్మ, షాహినా, ప్రాధమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పలువురు గర్భిణీలు, బాలింతలు, మహిళలు, కిశోరబాలికలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# రాచ గున్నేరి హై స్కూల్ పిల్లలకు పోషక ఆహారం పంపిణీ



శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్: మండలంలోని రాచగున్నేరి హైస్కూల్లో గ్రామ పంచాయతీ సర్పంచ్ డాక్టర్ నర్రా భార్గవి ఆధ్వర్యంలో నర్రా అరుణమ్మ. బొల్లినేని కళావతి. పేరాల ముని రామయ్య. సౌజన్యంతో స్కూల్లోని విద్యార్థిని విద్యార్థులకు బలవర్ధకమైన న్యూట్రిషన్ అందించే ఆపిల్ అరటి పండ్లు. ఖర్జూరం. వడ పాయసం మొదలైనవి మంగళవారం అందించడం జరిగింది. కార్యక్రమంలో గానగారి ముని బాబు దంపతులు చేమూరు మురళి పాల్గొన్నారు.

# మున్సిపాలిటీలో ఏ సమస్య ఉన్నా వెంటనే పరిష్కారం

– కుప్పం మున్సిపల్ కమిషనర్ వి.శ్రీనివాసరావు



**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం పురపాలక సంఘం పరిధిలోని 25 వార్డులలో నివసిస్తున్న ప్రజలు వారి వారి వార్డుల యందు ఏదైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని మున్సిపల్ కమిషనర్ వి.శ్రీనివాసరావు తెలిపారు. వార్డులలో చెత్త బండి రాకపోయినా, కాలువల శుభ్రం చేయకపోయినా, తాగునీటి సమస్య ఉన్న మున్సపాలిటీ పరిధిలో ఏ ఇతర సమస్యలు ఉన్న వెంటనే కుప్పం పురపాలక కమిషనర్ వారి ఫోన్ నెంబర్ 9849901049కు ఫోన్ చేసి లేదా నేరుగా సంప్రదించవచ్చానని తెలిపారు. పై తెలిపిన వాటిలో కమిషనర్ దృష్టికి వచ్చిన ఏ సమస్యనైనా వెంటనే పరిష్కరించబడునని వారు తెలియజేశారు.

# 117 జీవో రద్దు కోరుతూ ఎమ్మెల్యేకు వినతి



**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం 117 జీవో ప్రకారం మూడు నాలుగు ఐదు తరగతులను ఉన్నత పాఠశాలలో విలీనం చేయడం పాఠశాల విద్యా వ్యవస్థ అద్వానంగా తయారైందని ఈ జీవోను వెంటనే రద్దుచేసి మూడు, నాలుగు ,ఐదు తరగతులను సమీప కిలోమీటర్ పరిధిలోని ఉన్నత పాఠశాలకు విలీనం చేసే 117 జీవో ను రద్దు చేయాలని కోరుతూ స్థానిక ఆర్ కె ఎస్ ఆర్ గవర్నమెంట్ హై స్కూల్ కు విద్యార్థి కిట్ల పంపిణీ కార్యక్రమానికి వచ్చిన ఎమ్మెల్యే థామస్ ఉపాధ్యాయ సంఘాలు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ జీవో వలన విద్యార్థుల్లో డ్రాపౌట్‌ల సంఖ్య పెరగడం మరియు తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలలకు మొగ్గు చూపడం జరుగుతుందని ఎమ్మెల్యే థామస్‌కి తెలియజేశారు.

# ఆడికృతిక హుండీ ఆదాయం లెక్కింపు



**చౌడేపల్లి, మేజర్ న్యూస్:** వళ్ళీ దేవసేన సమేత సుబ్రమణ్యస్వామి వారికి ఆడి కృతిక సందర్భంగా పట్టణం నందువెలసి ఉన్న శ్రీ అభీష్టద మృత్యుంజయ సాంమి వారి దేవస్థానం ప్రాంగణం లోగల వళ్ళీ దేవసేన సమేత సుబ్రమణ్య స్వామి వారి ఆడికృతిక హుండీ లెక్కింపును గ్రూప్ ఆఫ్ టెంపుల్స్ ఈ.వో కమలాకర్ రావు ఆద్వర్యంలో జరిగినది.అందులో ఐదువందల నోట్లు తొమ్మిది,రెండువందల నోట్లు పదహారు,వందనోట్లు వందాముప్పై ఏడు,యాబైరూపాయల నోట్లు వందా ఇరవై ఎనిమిది,ఇరవై రూపాయల నోట్లు మూడువందలా యాబై మూడు నోట్లు,పదిరూపాయల నోట్లు నాలుగు వందలా యనబై ,ఐదురూపాయల నాణేలు మూడువందలా డెబ్బై,రెండురూపాయల నాణేలు పదకొండు వందలు, ఒకరూపాయి నాణేలు పద్నాలుగు వందలా ఎనిమిది రూపాయలు వచ్చింది వీటి మొత్తము 45118 రూపాయలు అక్షలారా నలబై ఐదు వేలా నూట పద్దెనిమిది రూపాయలు. ఈ కార్యక్రమంలో ఎండోమెంట్ హరిప్రసాద్, దేవాస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

# ఆహార ప్యాకెట్లు పంపిణీ



**గూడూరు రూరల్ మేజర్‌న్యూస్:** గూడూరు సాయి సత్సంగ్ నిలయం నిర్వాహకులు వెదురు పాక పీఠం ఉపపీఠాధిపతులు ఆధ్యాత్మిక తత్వవేత్త అమ్మ కృపకు పాత్రులై సుఖశాంతులతో వర్ధిల్లాలని యజ్ఞ యాగాలు నిర్వహిస్తూ ప్రతి ఒక్కరికి తను లేదనుకుంటా తను దానధర్మాలు చేస్తున్నాం మహనీయులు అక్షర జ్ఞాన నదీ ప్రవాహంల వారి ప్రవచనములు సేవా కార్యక్రమం . మాధవసేవే మానవసేవలా చేస్తున్నారు. కోటా సునీల్ స్వామి జన్మదినం సందర్భంగా నెల్లూరు లోని పలు ప్రాంతాలలో ఉన్న నిరుపేదలకు అన్నదాన (వెజిటబుల్ బిర్యాని వంకాయ కూర పంపిణీ) చేశారు ఈ కార్యక్రమంలో తిరుమలశెట్టి చంద్ర, కీపూడి సుబ్రమణ్యం, తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద మహిళలకు చీరల పంపిణీ



**గూడూరు రూరల్ మేజర్ న్యూస్:** గూడూరు ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం గూడూరు బాలాజీ నగర్ లోని ప్రగతి ఆఫీస్ లో ఎద్దు భాస్కర్ కుమారుడు ఎద్దు రంజిత్ కుమార్ జన్మదినం సందర్భంగా 50 మంది పేద మహిళలకు చీరలు, వెజిటబుల్ బిర్యానీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కడివేటి చంద్రశేఖర్. సెక్రెటరీ జి చంద్రశేఖర్. ట్రెజరర్ కాటూరు శ్రీనివాసులు. రంజిత్. వనమ్మ .కార్యవర్గ సభ్యులు రాము. వెంకటేశ్వర్లు కోట వెంకటేశ్వర్లు . శీను. కృష్ణ రెడ్డి. నాగరాజు. పోతిరెడ్డి పెంచలయ్య. సంచి ముని ప్రసాద్ . వెంకటేశ్వర్లు. నారాయణ. తూపిలి జస్వంత్. నాగేంద్ర . సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయంపై అధ్యయనం చేపట్టిన రాజస్థాన్ వ్యవసాయ అధికారులు



**కుప్పం, మేజర్ న్యూస్:** చిత్తూరు జిల్లా, కుప్పంలో అటల్భుజల్ యోజన రాజస్థాన్‌కు చెందిన ఏడుగురు వ్యవసాయ పరిశీలకులు, ఆరుగురు రైతుల బృందం జిల్లాలో ప్రకృతి వ్యవసాయం సాగు పద్ధతులు, వివిధ రకాల పంట పొలాలను బృందం పరిశీలించారు. జిల్లా వ్యవసాయ శాస్త్రవేత్తలు అధికారులు తెలిపారు.కుప్పం మండలం లో శీగలపల్లి గ్రామం లో కృష్ణమూర్తి వాళ్ల పొలంలో సమీకృత వ్యవసాయం ఏటీఎం, ఏ గ్రేడ్ పద్ధతులలో కూరగాయల సాగు వేరుశెనగలు యూనివర్సల్ మోడల్, ఎంపీఎం షాప్ పద్ధతులు చూడడం జరిగింది.ఎస్ హెచ్ జి మహిళ సంఘ సభ్యులతో ప్రకృతి వ్యవసాయం గురించి రాజస్థాన్ బృందం వారు చర్చించారు.ఈ కార్యక్రమంలో, రాష్ట్ర టి.ఎల్ శ్రీనివాసులు, జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ వాసు, గురుప్రసాద్, ఎన్ ఎఫ్ ఏ , వ్యవసాయ పరిశోధకురాలు పుష్ప, రాష్ట్ర స్థాయి అధికారి కల్పన,రైతులు మరియు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

# అడికృత్తిక బ్రహ్మోత్సవాల్లో 150 స్కౌట్స్ అండ్ గైడ్స్ సేవలు

శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్: శ్రీకాళహస్తి శ్రీకుమార స్వామి ఆడికృత్తిక బ్రహ్మోత్సవాలలో భాగంగా 29, 30వ తేదీలలో 150 మంది భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ వలంటీర్లు భక్తులకు సేవలను అందించారు. ఆడి కృత్తికను పురస్కరించుకొని విజ్ఞాన గిరిపై వెలసిన శ్రీ కుమారస్వామి దర్శనానికి విశేషంగా తరలివచ్చిన భక్తులకు ఉదయం నుండి రాత్రి వరకు క్యూలైన్లలో క్రమబద్ధీకరించారు. తాగునీరు అందించారు. అలాగే నారద పుష్కరిణిలో జరిగిన తెప్పోత్సవానికి కూడా పాల్గొని, సేవలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ పి బి ఎస్, ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, బాబు అగ్రహారం, సరస్వతి బాయ్, భాస్కర్ పేట పురపాలక ఉన్నత పాఠశాల, ఏపీ గిరిజన సంక్షేమ పాఠశాల, ప్రభుత్వ మహిళా డిగ్రీ, అమరావతి జూనియర్ కళాశాలకు చెందిన స్కౌట్స్, గైడ్స్, రోవర్లు, రేంజర్లు పాల్గొన్నారు. కార్యాలయ కమీషనర్ టి. రమేష్ బాబు పర్యవేక్షణలో జిల్లా ట్రైనింగ్ కమీషనర్ వెంకటేశ్వర్లు, రాష్ట్ర కార్యనిర్వాహ సహాయ కమీషనర్ కోటేశ్వరరావు, యూత్ చైర్మన్ ఎస్ కె అజారుద్దీన్, గైడ్ కెప్టెన పద్మావతి, నిర్మల, సరిత, స్కౌట్ మాస్టర్లు ధనుష్, సుబ్రహ్మణ్యం, రోవర్ లీడర్లు, మహేంద్ర, విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యాలయంలో అన్నదానం మహాభాగ్యం



**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** శిక్షా సప్తాహ్ లో భాగంగా శుభ్ దిన్ భోజన్ ఏర్పాటు డోనార్లకు గొప్ప భాగ్యమని హెచ్.ఎం కేశవులు అన్నారు. మంగళవారం డీ.ఎం. పురం ఉన్నత పాఠశాల ఆవరణలో పేరెంట్స్, విద్యార్థులు, ఉపాధ్యాయులకు సహపంక్తి భోజనం ఏర్పాటు చేసారు.దాతలు పీ.సుధాకర్, ఎం. కె.చైతన్యలు 225 మందికి వడ, పాయసం, అరటిపండు, కేసరి అందించారు. ఈ సందర్భంగా విద్య సంవత్సరంలో 100రోజుల పాటు విద్యార్థులకు మీల్స్, రిఫ్రెష్మెంట్ ఏర్పాటుకు దాతలు ముందుకు వచ్చి రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. విద్యాలయాల్లో అన్నదానం చేయడం మహత్భాగ్యమని దాతలు వినియోగించుకోవాలన్నారు. ఎండీఎం లోగో ఆకారంలో కూర్చుని విద్యార్థులు, తల్లులు భోజనం చేసారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుబ్రమణ్యం రెడ్డి, వెంకటరమణయ్య, డిల్లి బాబు, చిన్నయ్య శెట్టి, తిరుమల రాజు, రంజిత్ కుమార్, సరస్వతి, హరిత, మాలతి, సుమతీ, ఆశ, విద్యార్థులు పాల్గొన్నారు.

# స్కీం వర్కర్ల ధర్నా

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి రెవెన్యూ డివిజన్ కార్యాలయం ఎదుట బుధవారం ఉదయం 10 గంటలకు సిఐటియు అనుబంధ సంఘాల స్కీం వర్కర్లు అధికార, రాజకీయ వేధింపులకు వ్యతిరేకంగా ధర్నా చేపట్టనున్నారని ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అంగేరి పుల్లయ్య మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిపక్షంలో ఒకలా అధికారంలో మరోలా వ్యవహరిస్తున్న కూటమినేతల తీరు తీవ్ర ఆక్షేపణీయమని తెలిపారు. తమ హక్కుల కోసం పోరాడుతున్న స్కీమ్ వర్కర్ల గళాన్ని రాష్ట్ర ప్రభుత్వానికి వినిపించేలా మీడియా మద్దతు కావాలని ఆయన కోరారు.

# గ్రామ దేవత శ్రీ బంగారమ్మ ప్రత్యేక పూజలు

**కార్వేటి నగరం, మేజర్ న్యూస్:** కార్వేటి నగరంలో వెలసిన గ్రామ దేవత శ్రీ బంగారమ్మ ఆలయంలో మంగళవారం ఉదయం అమ్మవారికి, పాలు, పెరుగు ,తేనె, హరిద్రవం, పసుపు, కుంకుమ అభిషేకం నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద మహిళలు భక్తిశ్రద్ధలతో పొంగళ్ళు పెట్టి నైవేద్యం సమర్పించి, రాహుకాలం పూజలు కుంకుమార్చనలు నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కొప్పేటి ప్రసాద్, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు రంగ నాథ మొదలియార్, కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# సుందరమ్మ తిరునాళ్లకు రెండవ వారం దండోర



**చిల్లకూరు, మేజర్‌న్యూస్:** చిల్లకూరు దళితవాడలోని సుంద రమ్మ గుడిలో అమ్మవారికి మంగళవారం ప్రత్యేక పూజలు జరిగాయి. ఆగస్టు 9, 10, 11 తేదీల్లో నిర్వహించనున్న తిరునాళ్లలో భాగంగా రెండవ మంగళవారం తప్పెట్లు, యువకుల నృత్యాల నడుమ భక్తులు అమ్మవారికి అంబలి పోసే కార్యక్రమం, గ్రామ పెద్దలు, యువకులు ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు.

# సుబ్రహ్మణ్యం స్వామి సేవలో డాక్టర్ చంద్రప్ప



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** భారత ప్రధాని నరేంద్ర మోదీ పాలనలో భారతదేశం సుభిక్షంగా ఉండాలని శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని బిజెపి తిరుపతిజిల్లా అధ్యక్షులు డాక్టర్ చంద్రప్ప ఆడికృతిక సందర్భంగా దర్శించుకున్నారు. శ్రీకాళహస్తి పట్టణం ఆడికృత్తిక సందర్భంగా విజ్ఞానగిరిపై వెలసి ఉన్న శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి వార్షికోత్సవాలను పురస్కరించుకొని తిరుపతి జిల్లా అధ్యక్షులు డాక్టర్ చంద్రప్ప శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి అభిషేక కాలంలో పాల్గొని ప్రధాని నరేంద్ర మోడీ పాలనలో భారతదేశ అభివృద్ధి పథంలో పయనించి ప్రజలందరూ సంతోషంగా ఉండాలని స్వామివారినీ ప్రార్థిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు.

# ఉపాధి హామీ పథకంలో తిమింగలాలపై వేటు

**గూడూరు, మేజర్‌న్యూస్:** చిల్లకూరు మండలంలో ఉపాధి హామీలో భారీగా వెలుగు చూసిన అవినీతి అక్రమాలు వెలుగు చూడడంతో అధికారులు తమ ప్రతాపం చూపించారు. 2023–24 సంవత్సరానికి గాను ఉపాధి హామీలో 16 కోట్ల 56 లక్షలు పనులు జరిగినట్లు అంచనాతో పనులు నిర్వహించగా 2 కోట్ల 66 లక్షల రూపాయలు అవినీతి జరిగినట్లు సామాజిక తనిఖీలలో అధికారులు గుర్తించారు. దీంతో 16 మంది ఫీల్డ్ అసిస్టెంట్ లు, 5 మంది టెక్నికల్ అసిస్టెంట్ లు, ఇద్దరు జేఈ లను డ్వామా పీడీ శ్రీనివాస ప్రసాద్ సస్పెండ్ చేశారు. క్రింది స్థాయి సిబ్బందితో ఉపాధి హామీ అధికారులు కుమ్మక్కు అవడంతో భారీ అవినీతికి తెరలేపినట్లు ఆరోపణలు వస్తున్నాయి.



# ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు..

▸ సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని సర్వేపల్లి శాసన సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ధ్వజమెత్తారు. పొదలకూరు పట్టణంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో మంగళవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు పుస్తకాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. గత ప్రభుత్వం ఐదు సంవత్సరాల నుండి పుస్తకాలను పంపిణీ చేయలేదని నాడు-నేడు చూడమంటారని లోకేష్ విద్యా శాఖ మంత్రి అయిన తర్వాత పంపిణీ చేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వంలో మంత్రులు గాని ముఖ్యమంత్రి గాని శాఖల వారిగా సమీక్షలు నిర్వహించకుండా కమిషన్లు ఏ విధంగా వస్తాయో చూసుకున్నారని చివరికి ఏమైందని ప్రశ్నించారు. ఘోరమైన వైఫల్యాలు చవిచూశామన్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే చాలానే ఉన్నాయన్నారు. మంత్రులైన ముఖ్యమంత్రులైన అధికారులతో సమీక్షలు పెట్టిన పాపాన పోలేదని తెలిపారు. సెక్రటేరియట్‌కు ఎప్పుడైనా పోయారా, ఏ శాఖ గురించైన ఏ మంత్రికైనా తెలుసా రాష్ట్రాన్ని సర్వనాశనం చేసి అదోగతి పాలు చేశారని అన్నారు. పొదలకూరులో బాలికల వసతి గృహం శిధిలావస్థకు చేరి బాలికలు బిక్కుబిక్కుమంటూ ఉంటున్నారని పట్టించునే నాధుడే కరువయ్యారని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండలాధ్యక్షుడు తలచీరు మస్తాన్ బాబు, పట్టణ అధ్యక్షుడు బొద్దులూరు మల్లికార్జున్ నాయకుడు, బక్కయ్య నాయుడు, జనసేన సర్వేపల్లి నియోజవర్గ అధ్యక్షులు బొబ్బేపల్లి సురేష్ నాయడు, మండల మహిళా అధ్యక్షురాలు ఆదాల సుగుణమ్మ, మైనారిటీ నాయకులు జమీర్ బాషా, ఖాదర్ బాషా, బోగోలు భాస్కర్ రెడ్డి, దేగా యశ్వంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# వీఎస్‌యూలో హెల్మెట్ పై అవగాహన, బైక్ ర్యాలీ






**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** కాకుటూరులోని విక్రమ సింహపురి యూనివర్సిటీ, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సంయుక్తంగా యూనివర్సిటీ నందు హెల్మెట్‌పై అవగాహన కల్పించి బైక్ ర్యాలీని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఎస్.విజయభాస్కర రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ద్విచక్ర వాహనదారులందరూ విధిగా హెల్మెట్ ధరించాలని, తద్వారా వారి ప్రాణాలను కాపాడుకోగలరని తెలుపుతూ, హెల్మెట్ ధరిస్తే ప్రమాద సమయాల్లో హెల్మెట్ మనల్ని కాకుండా మన కుటుంబాలకు కూడా రక్షణ వలయంగా ఉండి మనలను కాపాడుతుందని, అటువంటి హెల్మెట్‌ను ప్రతి ఒక్కరు విధిగా బాధ్యతగా వాడాలని సూచించారు. అలాగే యూనివర్సిటీలో ప్రతి ఒక్కరు కూడా విధిగా హెల్మెట్‌ను ధరించే విధంగా ఒక సర్క్యులర్‌ను జారీ చేయాలని విశ్వవిద్యాలయ సచివులు డాక్టర్ కె.సునీతని ఆదేశించారు. అనంతరం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సివిల్‌జడ్జి కే.వాణి మాట్లాడుతూ.. హెల్మెట్ వాడకం ద్వారా దేశంలో అనేకమంది పెద్ద పెద్ద రోడ్డు ప్రమాదాల నుంచి తప్పించుకొని తిరిగి వారు మంచి జీవితాన్ని సాగిస్తున్నారని అధ్యయనాల ద్వారా తెలిసిందని చెప్పారు. ఇలాంటి మంచి కార్యక్రమాలను నిర్వహిస్తున్న విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ విభాగాన్ని వారు అభినందించారు. అనంతరం వారు బైక్ ర్యాలీని ప్రారంభించారు. ఈ బైక్ ర్యాలీలో స్వయంగా విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఎస్.విజయభాస్కర రావు, విశ్వవిద్యాలయ సచివులు డాక్టర్ కే.సునీత హెల్మెట్ ధరించి ర్యాలీలో పాల్గొన్నారు. ఈ ర్యాలీ యూనివర్సిటీ నుండి కాకుటూరు గ్రామం మీదగా వెళ్లి జాతీయ రహదారి మీదుగా తిరిగి యూనివర్సిటీకి చేరుకుంది. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య సి.హెచ్ విజయ, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఉదయ్ శంకర్ అల్లం, నెహ్రూ యువ కేంద్ర జిల్లా అధికారి మహేందర్ రెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ బీవీ సుబ్బారెడ్డి, ఎన్ఎస్ఎస్ నోడల్ ఆఫీసర్ నీలమణికంఠ వివిధ విభాగాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

### మెడికల్ కాలేజీలలో సీట్ల పెంపుదలపై చేపట్టిన

# చర్యల వివరాలు తెలపండి

వైసీపీ ఎంపీ బీద మస్తాన్ రావు



**నెల్లూరు (వైద్యం), మేజర్‌న్యూస్ :** మెడికల్ కళాశాలలో సీట్ల సంఖ్య పెంపుదలపై కేంద్ర ప్రభుత్వం చేపట్టిన చర్యలను వివరించాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు యాదవ్ మంగళవారం రాజ్యసభలో ప్రశ్నించారు. అందుకు స్పందించిన కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖలో మంత్రి అనుప్రియ పటేల్ సమాధానమిస్తూ ప్రభుత్వం వైద్య కళాశాల సంఖ్యను పెంచిందని తద్వారా ఎంబిబిఎస్ సీట్లు పెరిగాయని తెలిపారు. 2014కి ముందు 387గా ఉన్న మెడికల్ కాలేజీలు ఇప్పుడు 731కి పెరిగి 88 శాతం వృద్ధి ఉందని చెప్పారు. ఇంకా 2014కి ముందు 51,348గా ఉన్న ఎంబీబీఎస్ సీట్లు ఇప్పుడు 1,12,112కి పెరిగి 118శాతం పెరిగాయని తెలిపారు. 2014కి ముందు పిజి సీట్లు 31,185 ఉండగా ప్రస్తుతం 72,627కి పెరిగి 133శాతం పెరిగాయని తెలిపారు. కేంద్ర మంత్రి అనుప్రియ పటేల్ సమాధానమిస్తూ 2023-24 సంవత్సరానికి ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో 56,300 ఎంబిబిఎస్ సీట్లు, 33,416 పోస్ట్ గ్రాడ్యుయేషన్ సీట్లు ఉన్నాయని తెలిపారు. ప్రైవేట్ మెడికల్ కాలేజీలలో 2023-24వ సంవత్సరానికి 52,640 ఎంబీబీఎస్ సీట్లు ఉండగా, 21,418 పోస్ట్ గ్రాడ్యుయేషన్ మెడికల్ సీట్లు ఉన్నాయని కేంద్ర మంత్రి తెలిపారు.

## నియోజకవర్గ ప్రజలు సుఖశాంతులతో ఉండాలి

గంగమ్మను ప్రార్థించిన కావలి ఎమ్మెల్యే కావ్య



**కావలి, మేజర్‌న్యూస్ :** రూరల్ మండలం రాజువారి చింతలపాలెంలో మంగళవారం జరిగిన గంగమ్మ పొంగళ్ళ కార్యక్రమానికి కావలి కావలి శాసనసభ్యులు హాజరయ్యారు. గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డికి గ్రామస్తులు సాదరంగా ఆహ్వానం పలికారు. గంగమ్మను దర్శించుకున్న ఎమ్మెల్యే కావలి నియోజకవర్గం ప్రజలు సుఖ, సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని గంగమ్మను కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కావలి రూరల్ మండల అధ్యక్షులు ఆవుల రామకృష్ణ రాష్ట్ర కార్యదర్శి పమిడి రవికుమార్ చౌదరి, జిల్లా ఉపాధ్యక్షులు బీదగిరిధర్, పలగాటి శ్రీనివాసులురెడ్డి స్థానికులు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో శుభతిది భోజన కార్యక్రమం




**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మర్రిపాడు మండలంలోని నందవరం ఆదర్శ పాఠశాల నందు మంగళవారం శుభతిథి భోజన కార్యక్రమాన్ని పాఠశాల ఉపాధ్యాయురాలు కళావాణి, ఉపాధ్యాయులు, ఇతర దాతల సహకారంతో నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ లక్ష్మి నారాయణ మాట్లాడుతూ.. దాతల సహకారంతో మధ్యాహ్న భోజనంలో విద్యార్థులకు అదనపు ఆహార పదార్థాలను అందించడం మంచి కార్యక్రమని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి-2 ధనలక్ష్మి, సాహెూ ఫౌండేషన్ వ్యవస్థాపకులు పడచల నాగేశ్వరరావు, ఎంఆర్జీ రాజేంద్రకుమార్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## చేనేత సమస్యలపై జిల్లా కలెక్టర్‌కి వినతి



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో సోమవారం జూలై 29వ తేదీన జిల్లా కలెక్టర్‌కి 15 రకాల డిమాండ్లతో జిల్లా చేనేత కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘ అధ్యక్షుడు పముజుల హరి మాట్లాడుతూ.. రాష్ట్రంలోని చేనేత సహకార సంఘాలకు తక్షణమే పాలకవర్గ ఎన్నికల నిర్వహించాలని, చేనేత సహకార సంఘాలకు ప్రభుత్వం చెల్లించవలసిన బకాయిలను వెంటనే చెల్లించాలి చేనేత పై కేంద్ర ప్రభుత్వ విధించిన జీఎస్టీని రద్దు చేయాలి చేనేతలకు ప్రత్యేక బ్యాంకులు ఏర్పాటు చేసి రుణాలు మంజూరు చేయాలని, అలాగే పలు రకాల డిమాండ్లు కూడా ప్రభుత్వ ఇవ్వాలని అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్‌కి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘ అధ్యక్షుడు పముజుల హరి ఆంధ్రప్రదేశ్ చేనేత గిరిజన సంఘ సహాయక కార్యదర్శి మన్నెం రాంబాబు, కండే శివప్రసాద్ పన్నెం సునీల్ బొగ్గుల ఖుషి పలువులు చేనేత కార్మికులు పాల్గొన్నారు.